జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 22 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- ఈనెల 25 తో ముగియనున్న సర్వే
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి:** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని

మిగతా 2 లో...





## ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

- సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి:** సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాల లో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ రాజుపేట గ్రామంలో చింత కాయల నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్ ను పరిశీలించారు. మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు, కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు , మేకల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్ కు వివరించారు. రైతు తెలిపిన ప్రకారం, 300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు, నాటు కోళ్లు, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్

మిగతా 2 లో...



### డంపింగ్ యార్డ్లుగా మారుతున్న

## ప్రధాన రహదారి

**ఫారెస్ట్ అధికారుల అనుమతులతోనా.....?**

**మున్సిపాల్ అధికారుల నిర్లక్ష్యం....?**

- ప్రయాణికులకు తీవ్ర దుర్వాసన, కాలుష్య భయం.

**పాల్వంచ(రూరల్ ),అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కేటీపీఎస్ పరిసర ప్రాంతం పాండురంగాపురం–సూరారం ప్రధాన రహదారి ఇప్పుడు చెత్త నిల్వ కేంద్రంగా మారింది.గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద ఎత్తున వ్యర్థ పదార్థాలను రహదారి పక్కన పారవేస్తుండగా,అధికారులు మాత్రం చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.ఈ రహదారి ఇరువైపులా ఫారెస్ట్ కార్పొరేషన్ ఆధీనంలోని జామాయిల్ సాగు ప్రాంతం ఉంది.ఈ ప్రాంతంలోనే వ్యర్థాల మోపిడి జరుగుతుండటంతో,గ్రామస్తులు ఫారెస్ట్ అధికారుల లేదా మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “అధికారులు చూస్తూనే చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారం వారితో సహకారంతోనే

మిగతా 2 లో...

## గిరిజన అభ్యుదయ భవనం, సమ్మక్క ఫంక్షన్ హాళ్లను వాడుకలోకి తేవాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం ,అక్టోబర్ 21,ప్రజాజ్యోతి :** ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన అభ్యుదయ భవనం,సమ్మక్క – సారలమ్మ ఫంక్షన్ హాళ్లను ఆదివాసీ గిరిజనులకు నామమాత్రపు రుసుంతో వివాహాది వేడుకలు, సభలు,సమావేశాలు నిర్వహించుకునేలా వాడుకలోకి తేవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఈ రెండు భవనాలను పీవో రాహుల్ ఐటీడీఏ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత విశాలంగా నిర్మించి, అన్ని సౌకర్యాలు ఉన్న ఈ భవనాలను ఆదివాసీల కుటుంబాలు శుభకార్యాలకు ఉపయోగించుకునేలా సౌకర్యాలు సరిదిద్ది అవకాశం కల్పించాలన్నారు. అలాగే గిరిజనేతరులకు సైతం

మిగతా 2 లో...

## తెలంగాణ ఎమ్మెల్యే కోటా నిధులతో ఆంధ్రాలో రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే అంగీకారం

- ఇసుక లారీలు నడిచేందుకు రూ.30 లక్షలతో ఏపీలో 3.కి.మీ. రోడ్డు మరమ్మత్తులు చేస్తానని ఎమ్మెల్యే తెల్లం హామీ
- రెండు రోజుల పాటు తెలంగాణ ఇసుక లారీలను అడ్డుకున్న ఏపీ గ్రామస్తులు
- భద్రాచలం ఎమ్మెల్యే జోక్యంతో సర్దుమణిగిన వివాదం
- రోడ్డు మరమ్మత్తులయ్యే వరకు ఇసుక ఆన్లైన్ బుకింగ్ నిలిపివేత



**భద్రాచలం, అక్టోబరు 21, ప్రజాజ్యోతి :** భద్రాచలం మీదుగా ఇసుక లారీలు నడిచేందుకు, ఇసుక లారీలతో ధ్వంసమైన ఏపీలోని యటపాక నుంచి తూరుబాక వరకు ఉన్న 3 కి.మీ. భద్రాచలం–చర్ల ప్రధాన రహదారిని తన ఎమ్మెల్యే కోటా నిధులతో తక్షణ మరమ్మత్తులు చేయించేందుకు ఏపీలోని నాలుగు

మిగతా 2 లో...

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి...)

తమ విలువైన సమాచారాన్ని అందజేశారని కలెక్టర్ తెలిపారు,.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాలని కలెక్టర్ తెలిపారు.

## ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్


(మొదటి పేజీ తరువాయి...)



(జీవ బొగ్గు) తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎండిన చెట్ల కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు. ఈ విధంగా తయారైన బయోచార్ ను గోమూత్రం , గోవుపేడలో కొన్నిరోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును కూడా పరిశీలించారు.అనంతరం కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో మాట్లాడిన అనంతరం వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు.కేంద్రంలో పెంచిన ఆరు రకాల ఆకుకూరలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆకుకూరలు ఒకేసారి కాకుండా వారానికోసారి మారుస్తూ అందుబాటులో ఉంచాలని సూచించారు. మునగ, వెలగా, చింత, ఉసిరి, కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు., గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్లుగా మారుతున్న ప్రధాన రహదారి.

(మొదటి పేజీ తరువాయి...)



జరుగుతోందేమో అనిపిస్తోంది"అని స్థానికులు ఆ రోపిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా పడేసిన వ్యర్థాలు దుర్వాసనతో ఊపిరి తీసుకోవడం కష్టంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "వర్షాకాలం ముగిసి శీతాకాలం మొదలయ్యే వేళ దగ్గు,జలుబు,జ్వరాలు ఎక్కువవుతున్నాయి.కాలుష్య గాలితో చిన్నపిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు"అని వారు తెలిపారు.వ్యర్థాల కారణంగా పర్యావరణ కాలుష్యం విస్తరిస్తుండగా,సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.తక్షణమే పరిశీలించి చెత్త వేయడం ఆపి,రహదారి శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

- అంజన్నకు తమలపాకులతో ప్రత్యేక ఆర్చన
- చిత్త నక్షత్రం సందర్భంగా సుదర్శన హోమం





**భద్రాచం,అక్టోబరు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుహీన్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీతాయారు ఆలయంలో న్యాయమూర్తి తహీన్ కుమార్ వేద ఆశీర్వచనం అందజేసి, భద్రాద్రి దేవస్థానం తరపున జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట – దేవస్థానం ఈవో కె.దామోదరరావు, తహసీల్దారు దనియాల రామకృష్ణ, ఆలయ ఏఈవో శ్రావణ్ కుమార్ ఉన్నారు. అదేవిధంగా రామాలయంలో మంగళవారంను పురస్కరించుకొని దాసాంజనేయస్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక ఆర్చన, పూజలు నిర్వహించారు. నిత్యకల్యాణ మండపంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు. అలాగే మంగళవారం సుదర్శన హోమం నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, ఇతర ప్రత్యేక పూజలను యాగశాలలో నిర్వహించారు.

## తెలంగాణ ఎమ్మెల్యే కోటా నిధులతో ఆంధ్రాలో రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే అంగీకారం

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామాలకు చెందిన ప్రజలకు హామీ ఇవ్వడంతో వారు శని, ఆదివారాలు నిరంతరాయంగా ప్రధాన రహదారిపై ఏపీలోని కన్నాయిగూడెం, చింతలగూడెం వద్ద చేస్తున్న ధర్నాను విరమించారు. శుక్రవారం రాత్రి నుంచి వందల సంఖ్యలో ఇసుక లారీలు ఏపీలోని గ్రామాల మీదుగా వెళ్తుండటంతో రోడ్లపై విపరీతమైన రద్దీ, ట్రాఫిక్ సమస్య ఏర్పడటంతో శనివారం మధ్యాహ్నం నుంచి మళ్లీ ఏపీలోని టీడీపీ, వైఎస్ఆర్సీపీ, సీపీఎం నాయకులతో స్థానికులు కన్నాయిగూడెం, చింతలగూడెం, సీతంపేట వద్ద ట్రాక్టర్లను అడ్డంపెట్టి ఆందోళనకు దిగారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. తాము తమ రోడ్లపై నుంచి ఇసుక లారీలను అనుమతించమని సాధారణ వాహనాలను మాత్రమే అనుమతిస్తామని, ఇప్పటికే ధ్వంసమైన రోడ్లపై తాము తిరగ లేకపోతున్నామని ఆందోళనకు దిగారు. దీంతో ఆదివారం ఉదయం వరకు ధర్నా కొనసాగుతుండటంతో ఎమ్మెల్యే మూడు గ్రామాల ప్రజలతో ఫోన్లో మాట్లాడారు. అయినా వారు మాట వినకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వయంగా ఆందోళనకారుల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారంపై చర్చలు జరిపారు. తెలంగాణ ఇసుక లారీల వల్ల రోడ్లు పాడైపోవడంతో పాటు దుమ్ము, దూళి ఇళ్లల్లోకి వస్తోందని, రహదారి సమీపంలో వ్యాపారాలు సైతం చేయలేకపోతున్నామని వారు ఎమ్మెల్యేను నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే వెంకట్రావు తెలంగాణలోని తూరుబాక నుంచి వెంకటాపురం వరకు ఇప్పటికే నూతన రహదారి మంజూరైందని, ఆంధ్రాలో ఉన్న రోడ్డును నేను స్వయంగా నా నిధులతో మరమ్మత్తులు చేయించి ఇస్తానని ఆ పనులను రేపటి నుంచే కొనసాగిస్తానని, ఇందుకోసం రూ.30 లక్షలు కేటాయించడం జరుగుతోందని హామీల వర్షం కురిపించాడు. దీంతో ఆందోళన సర్దుమణిగింది.

## కార్తీకమాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

- అరుణాచలం, పంచరామ క్షేత్రాలకు బస్సు సౌకర్యం

**భద్రాచలం, అక్టోబరు 21,ప్రజాజ్యోతి :** కార్తీక మాసం సందర్భంగా దేశంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన అరుణాచలంతో పాటు ఏపీలో ఉన్న పంచారామక్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారమం, సామర్లకోట, అన్నవరంకు ప్రత్యేక ప్యాకేజీలపై సూపర్ లగ్జరీ బస్సులను నడపనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డీఎం జోగయ్య తెలిపారు. ఈ బస్సులు అక్టోబరు 26, నవంబరు 2, 9, 16 – తేదీల్లో ఆదివారాలలో రాత్రి 8 గంటలకు బయలేరుతాయని పేర్కొన్నారు. పంచరామాలకు సూపర్ లగ్జరీ బస్లకు టికెట్ట ధర రూ.2150, పిల్లలకు రూ.1100 ఉంటుందని అన్నవరంకు పెద్దలకు రూ.720, పిల్లలకు రూ.410ని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9390612253, 73828580 84, 9959225987 లో సంప్రదించాలని కోరారు.

## గిరిజన అభ్యుదయ భవనం, సమ్మక్క ఫంక్షన్ హాళ్లను వాడుకలోకి తేవాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఫంక్షన్లకు బుక్ చేసుకునేలా వీలు కల్పించాలని, ఈ సమయంలో గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పీవో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ ఏవో సున్నం రాంబాబు, డీఈ హరీష్, టిఎ శ్రీనివాస్, పీఎంఆర్సీ పర్యవేక్షకులు కృష్ణార్జునరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా లాంగ్ జప్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు విరిగిన వెలకం సంతోష్ కు వైద్యం కోసం పీవో రూ.25 వేల ఆర్థిక సహాయంను తల్లిదండ్రులకు అందించారు.

## జీయర్ మఠం ఆధ్వర్యంలో పారిశుద్య మహిళ కార్మికులకు వస్త్రాల పంపిణీ



**భద్రాచలం, అక్టోబరు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని జీయర్ మఠం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి జన్మదినం సందర్భంగా పారిశుద్య మహిళ కార్మికులకు వస్త్రాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 80 మంది పారిశుద్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీయర్మఠం అధ్యక్షులు వెంకటాచార్య, రామాలయం వేద పండితులు మురళీకృష్ణమాచార్యులు, పాకాల దుర్గాప్రసాద్, సూర్యనారాయణ, హరిచంద్రనాయక్, రాము పాల్గొన్నారు.

# ధ్వంసమైన రహదారుల పై బీఆర్ఎస్ డిజిటల్ క్యాంపెయిన్



**జూలూరుపాడు అక్టోబర్ 21 ప్రజా జ్యోతి :** జిల్లాలో ధ్వంసమైన రహదారులను తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా కొత్తగూడెం – ఖమ్మం మార్గంలోని జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండా వద్ద ధ్వంసమైన ప్రధాన రహదారిపై కూర్చొని నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ ధ్వంసమై ప్రమాదభరితంగా ఉన్న రహదారులకు వెంటనే ఈ మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.


# యువత క్రీడారంగంలో రాణించాలి




**పినపాక అక్టోబర్ 21 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానంపేట పంచాయతీలో మంగళవారం రోజున స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో జానంపేట పంచాయతీ పరిధిలో గల ముకుందాపురం, దుబ్బ గుంపు, జానంపేట ఎస్సీ కాలనీ, జానంపేట కొత్త గుంపు గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్టు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, దాట్ల రాజేష్ మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని క్రీడా స్పోర్ట్స్ తో స్నేహ భావం మెరుగుపడుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. యువత మంచిగా ప్రాక్టీస్ చేసి ఇకముందు జానంపేట పంచాయతీ పరిధిలో నిర్వహించు వాలీబాల్ టోర్నమెంట్లో మన పంచాయతీ టీములు పాల్గొని టోర్నమెంట్లో విజయం సాధించి మన పంచాయతీకి, మీకు క్రీడా సామాగ్రి అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కన్నతల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యక్షతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జానంపేట యువత తదితరులు పాల్గొన్నారు.

# పేలిన ప్రెషర్ కుక్కర్

**చర్ల, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్లోని అన్నపూర్ణ హోటల్లో కుక్కర్ పేలిన ఘటన చోటుచేసుకుంది . అన్నపూర్ణ హోటల్ యజమాని శ్రీను తన హోటల్ పనుల నిమిత్తం కుక్కర్ ని గ్యాస్ స్టవ్ మీద పెట్టి తన పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కుక్కర్ పేలింది ఆ పేలుడు ధాటికి ఆ హోటల్లోని పైన ఉన్న రేకులు విరిగి క్రిందకిపడ్డాయి పక్కనున్న సామాను స్టవ్ ధ్వంసం అయ్యాయి. కుక్కర్ పేలే సమయంలో పక్కనే ఉన్న హోటల్ యజమాని శీను ఆ శబ్దం ఒక్కసారిగా విని షాక్ కి గురయ్యాడు . కుక్కర్ పేలిన ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కుక్కర్ ని వినియోగించే వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వచ్చిన వారు తెలియచేసారు .





# పేరేమోఇందిరమ్మ ఇండ్లకు ఉపయోగించేది వేరే పనులకు

- రాత్రి పగలు తేడా లేకుండా మట్టి తోలకాలు
- సీతారామ కాలువ మట్టి తరలింపు ఆందోళనలో రైతులు
- పోలీసులను చూసి జెసిబి తాళం కాల్వలోకి విసిరిన వైనం





**జూలూరుపాడు అక్టోబర్ 21 ప్రజా జ్యోతి:** మండల వ్యాప్తంగా గత కొంత కాలంగా అక్రమ మట్టితోలకాలు జరుగుతున్నాయి అయితే కొంతమంది ఏ రోజు పార్టీలో తిరగనివాళ్లు అధికార పార్టీ అంటూ చెప్పుకొని మట్టి వ్యాపారాన్ని సాగిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్న చందంగ వ్యాపారం సాగిస్తున్నారు అయితే మట్టి ఏదైనా గుట్ట నుండో పొలం నుండో తరలిస్తారు కానీ వీరు పని ఇంకా సులువు చేసుకోవడానికి సీతారామ కాలువ మట్టిని తోడేస్తున్నారు. అయితే పేరు ఇందిరమ్మ ఇండ్లకు కానీ వీరు మట్టిని అవసరాల కోసం విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు అయితే ప్రజాప్రతినిధుల వద్ద మాత్రం ఇందిరమ్మ ఇండ్లకు మట్టి అని చెప్పి రావడం వారిని బదనాం చేస్తున్నారు అయితే ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్నారు స్థానికులు అయితే ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభమై స్లాబ్ లెవల్ వచ్చిన తర్వాత కూడా ఇందిరమ్మ ఇండ్లకు మట్టి ఇప్పుడు అవసరం ఉందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి అయితే అధికారులు వెళ్లడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది మట్టి తోలకాల వద్దకు వెళితే మేము ఎమ్మెల్యే మనుషులమంటూ చెప్పడం అధికారులు చేసేదేమీ లేక విను తిరగాల్సి వస్తోంది . అయితే కొందరు సీతారామ కాలువ మట్టిని తోలుతున్న విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు చెప్పటంతో అక్కడికి వెళ్లి ఒక జెసిబి ని రెండు ట్రాక్టర్లను అడ్డుకొని తీసుకువస్తుండగా జెసిబి ఓనర్ బండి రిపేర్ వచ్చినట్లు సృష్టించి జెసిబి తాళంను సీతారామ కాలంలో పడవేసినాడు అక్కడ కొంత సేపుపోలీసులకి మరియు జెసిబి యజమానికి వాగ్వాదం జరిగింది సీతారామకాలవ మట్టి కాలువ పక్క నుండి తొలగించడం వల్ల దిగువ భాగాన ఉన్న రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తది ఏమో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అకాల వర్షాలు వరదల వల్ల కాలువ నీరు పొంగి పంట పొలాల్లోకి వస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కానీ అక్రమార్కులు మాత్రం ఇవేమీ పట్టకుండా రాత్రి పగలు తేడా లేకుండా కాలువ మట్టిని ఇందిరమ్మ ఇండ్లు పేరు చెప్పి విక్రయాలు చేసుకొని డబ్బులు సంపాదిస్తున్నారు మరోపక్క అధికార పార్టీ వాళ్ళం అని చెప్పుకోవడం జరుగుతుంది అయితే నిజంగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరం ఉంటే సంబంధిత అధికారులు వారికి కూపన్ లాంటిది ఇస్తే బాగుంటుందనేది చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అలా కూపన్లు ఇస్తే అక్రమార్కులకు చెక్ పెట్టవచ్చు అనేది మరికొందరి వాదన.

# నూతన తాసిల్దార్ మర్యాద పూర్వకంగా కలసిన బీ ఆర్ ఎస్ నేతలు



**ఆళ్ళపల్లి.అక్టోబర్21.ప్రజాజ్యోతి:** మంగళవారం ఆళ్ళపల్లి మండల బి.అర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన పార్టీ అధ్యక్షులు కొమరం నరసింహారావు , మాజీ ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి , మాజీ జడ్పీటీసీ కొమరం హనుమంతు మాజీ సర్పంచ్ లు కొమరం నరసింహారావు , కోపరేటివ్ చైర్మెన్ గొగ్గేల రామయ్య , డైరెక్టర్ సాంబశివరావు , మండల నాయకులు కొమరం వెంకట్ , కల్తీ నాగేష్ , ప్రధాన కార్యదర్శి బాబా, కిషోర్ , మాజీ వార్డు సభ్యులు ఖయ్యుం, నరేడ్ల ప్రవీణ్ , గొగ్గేల లక్ష్మయ , గొగ్గేల లక్ష్మయ్య , పూనెం కృష్ణ న్యూడెమోక్రసీ పార్టీ కొమరం సత్యం తాటి నాగేశ్వరావు , చిట్టి మల్ల బాబు , తదితరులుపాల్గొన్నారు.

# జామాయిల్ నరికిన ఘటన

- టాస్క్ ఫోర్స్ విజిట్.
- ప్లాంటేషన్లో నరికిన మొక్కల వివరాలు సేకరణ.



**జూలూరుపాడు అక్టోబర్ 21 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని గుండపుడి అటవీ బీట్ లో గత ఐదు రోజుల క్రితం జామాయిల్ ప్లాంటేషన్లో కొంతమంది అక్రమంగా జామాయిల్ కర్రలను నరికి తోటలో దాచిన పెట్టిన విషయం స్థానికులకు తెలిసి ఉన్నతాధికారులకు తెలియజేయడంతో అక్రమ కలపను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్న వేళ మంగళవారం టాస్కోఫర్స్ అధికారి సిబ్బందితో కలిసి ప్లాంటేషన్ లో నరికిన మొక్కలను పరిశీలించారు ఎన్ని మొక్కలు నరికారు అనే విషయంపై ఆరా తీసి కొలతలు వేశారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్లాంటేషన్ సందర్శించామని నరికిన మొక్కల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని టాస్క్ ఫోర్స్ అధికారిని సలోజ చెప్పారు

# విస్తృతంగా వాహనాల తనిఖీలు




**ఇల్లెందు, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి:** ఇల్లందులోని జగదాంబ సెంటర్ లో మంగళవారం రాత్రి పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలు, డిఎస్పి ఎన్. చంద్రభాను నేతృత్వంలో, సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని జగదాంబ సెంటర్లో ఎస్సై సూర్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానిత వాహనాలను నిలుపుదల చేసి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల లైసెన్సులను ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం ఆర్టీసీ డిపో కండక్టర్ పై దాడి



**భద్రాచలం, అక్టోబరు 21,ప్రజాజ్యోతి :** ఖమ్మం నుంచి భద్రాచలం వస్తున్న ఆర్టీసీ కండక్టర్ పై భద్రాచలంలో ఓ మహిళ ప్రయాణికురాలి భర్త దాడి చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బస్సు పాల్వంచ బస్టాండులో ఆగిన సమయంలో ఇరువురు మహిళలు బస్సు ఎక్కగా బస్సు ఖాళీగా లేకపోవడం, కండక్టర్ తో వాగ్వివాదం పెట్టుకొని వారు దిగిపోయారు. మళ్లీ అదే బస్సు భద్రాచలం చేరుకోగానే ఆ ఇరువురు మహిళలకు చెందిన వ్యక్తి కండక్టర్ ఉమామహేశ్వరరావు వద్దకు వచ్చి వాగ్వివాదంకు దిగడంతో పాటు బస్సు ప్లాట్ ఫారం వద్దే కండక్టర్ ను విచక్షణారహితంగా కొట్టారు. దీంతో సమీపంలో ఉన్న ఆర్టీసీ సిబ్బంది వచ్చి సర్దిచెప్పారు. అలాగే ఈ విషయంపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు



చర్ల, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ): చర్ల మండలంలో సోమవారం వనవాసి పరిషత్ కి హైదరాబాద్ వాస్తవ్యులు పట్నాల జానకిరాం – మల్లీశ్వరి కుమారుడు వంశీ ఫణీంద్ర – నవ్యశ్రీ, మనవడు విరాజ్ కార్తికేయ ల అమ్మమ్మ, స్వర్గీయ గరిగ తాతయ్య సతీమణి గరిక సత్తెమ్మ వర్ధంతి సందర్భంగా విద్యార్థి నిలయంకు క్వింటా బియ్యం, దీపావళి పర్వదినం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల కూరలతో భోజన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బివివి స్‌ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ చదువులలో రాణించాలని నిలయ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి కావాల్సిన సౌకర్యాలను దాతల ద్వారా సమకూర్చడం అభినందనీయమని అన్నారు.ఇదే విధంగా విద్యార్థుల చదువులను గమనిస్తూ ఉపాధ్యాయులతో చర్చించి ఉత్తమ విద్య అందేలా కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అంది వారు ఉన్నత స్థితికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. హైదరాబాద్ లో స్థిరపడిన జానకిరాం – మల్లీశ్వరి దంపతులు ప్రతి ఏటా వనవాసి విద్యార్థులకు వితరణ అందచేస్తుండటం అభినందనీయని అన్నారు. ఇటువంటి వారు మరింత మంది ముందుకు వచ్చి విద్యార్థుల చదువులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. నిలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మల్లాది వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రవర్తన సరిగా ఉంటే ఎదుటి వారు సహాయం అందిస్తారన్న విషయం వనవాసీ విద్యార్థులను గమనిస్తే తెలుస్తుందన్నారు. వీరి క్రమశిక్షణ, అద్భుతంగా శ్లోకాలను పఠించే తీరుని గుర్తించిన దాతలు ఆర్థిక సహాయం అందించేదుకు ముందుకు రావడం హర్షనీయమని, దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు చదువులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వకంగా ఉండి విద్యార్థి నిలయంకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ అధ్యక్షులు తాటి పాపారావు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులకు చదువులతో పాటు సంస్కారం ఉందన్న విషయాన్ని గమనించిన దాతలు పెద్ద ఎత్తున ముందుకు రావడం గర్వకారణంగా ఉందన్నారు నిలయ కమిటీతో పాటు వసతి గృహంకు పేరుతీసుకు రావాలని కోరారు. వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ జీవితంలో వెలుగులు రావాలంటే చదువులు ముఖ్యమని, ఎంతో శ్రమించి చదివిస్తున్న తల్లిదండ్రుల రుణం తీర్చాలంటే కష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలని అన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ దేశ వ్యాపితంగా గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు పని చేస్తోందన్నారు. దేశ వ్యాపితంగా గిరిజన విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో అనేక వసతి గృహాలను నెలకొల్పిందన్నారు. ఇక్కడి విద్యార్థుల ప్రవర్తన, నిలయ కమిటీ కృషి ఫలితంగా చర్ల విద్యార్థి నిలయం రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని తెలిపారు. ఈ స్థానం నిలబెట్టుకునేందుకు విద్యార్థులు, కమిటీ సభ్యులు నిరంతరం కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న జానకిరాం – మల్లీశ్వరి దంపతులకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, బేబిరాణి, లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## నేస్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



బూర్గంపహాడ్,అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి):మండలంలోని నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన షేక్ ఖావుద్దీన్ పక్షవాతంతో బాధపడుతున్నాడు.ఆర్థిక పరిస్థితి బాగలేక మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సంప్రదించాడు. వారు వెంటనే స్పందించి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ.6,000, సంకా సురేష్ రూ.1000,మొత్తం రూ.7000రూపాయలను అందజేశారు.ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ షేక్ ఖావుద్దీన్ కు 67 సంవత్సరాలు ఉన్నప్పటికీ కనీసం వృద్దాప్యం పింఛన్ రాకపోవడం లేదని, పూరి గుడిసె కావడంతో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నాడని తెలిపారు.వీరి కుటుంబానికి ప్రభుత్వం వృద్దాప్య పింఛన్ ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.నేస్తం ట్రస్ట్ తరుపున అధికారులను కోరుతూ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి,సెక్రటరీ ఇంద్ల వెంకట రాజేష్,గౌరవ సలహాదారులు సంకా సురేష్,సభ్యులు కైపు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం



బూర్గంపహాడ్,అక్టోబర్ 21,(ప్రజా జ్యోతి):బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కొలువైయున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. దీపావళి పర్వదినం అమావాస్య మంగళవారం మరింత ప్రత్యేకమైనది కావడంతో స్వామి వారికి తెల్లవారుజాము నుండి వివిధ రకాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం తమలపాకులు, దానిమ్మ కాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పురోహితులు వేద పండితులు సత్యవ్రతులు తెలిపారు. పెదకడిమి (ఆంధ్ర) గ్రామానికి చెందిన సీతారామాంజనేయ భజన మండలి మునుసూరి వెంకట చౌదరి, విజయరాయి గ్రామ భజన బృందం వారితో హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేయించినట్లు ఆలయ పాలకమండలి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## అమరులైన పోలీస్ త్యాగాలు మరువలేనివి



ఆళ్ళపల్లి. అక్టోబర్21. ప్రజాజ్యోతి:ప్రజల శ్రేయస్సు కోసం రేయింబవళ్లు కష్టపడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్సై సోమేశ్వర్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో ప్రాణాలు సైతం అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ సిబ్బంది మౌనం పాటించారు.

## ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం



ఇల్లందు, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి:మండలంలోని చిల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కెరియర్ గైడెన్స్ పై కెరియర్ గైడ్ పంజి జయపాల్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వి.వాసుదేవచార్యులు విద్యార్థులకు పదవ తరగతి తర్వాత వివిధ కోర్సులు విద్య అవకాశాలు విద్యార్థులు ఆసక్తికి అనుగుణంగా కెరీర్ ను ఎంచుకునేందుకు హాలండ్ కోడ్ యాక్టివిటీ చేయించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థికి ఒక దిశా నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియజేయడమే కాకుండా విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయినా చాట్ బాట్ నెంబర్, హెల్ప్ లైన్ నెంబర్, వెబ్ సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు తెలంగాణ చాప్టర్ కోఆర్డినేటర్ డి. రమేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి.వాసుదేవాచార్యులు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. సైదులు, బి. శరత్ బాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేఖరికి కనకమేడల పరామర్శ




బూర్గంపహాడ్, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):బూర్గం పహాడ్ మండల నమస్తే తెలంగాణ పత్రికా విలేకరిగా పనిచేస్తున్న మండల పరిధిలోని సారపాకకి చెందిన మందపాటి వెంకటరెడ్డిని ఐటిసి పిఎస్పీడీ గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ మంగళవారం రాత్రి పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాల ను, కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూనియన్ నాయకులు ఉన్నారు.

## కార్తీకమాసం ప్రారంభం

- మల్లికార్జున స్వామి ఆలయంలో విశేష పూజలు





అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 21,ప్రజా జ్యోతి:అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం నుంచి పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభం అయినది. ఈ సందర్భంగా నెల రోజులపాటు ఆలయంలో భక్తి శ్రద్ధలతో అనేక విశేష కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై, అనంతరం రుద్రాభిషేకం, లింగార్చన, భ్రమరాంబా అమ్మవారి కుంకుమార్చనలు జరగనున్నాయి. సాయంత్రం వేళల్లో భక్తులు దీపాలు వెలిగించి స్వామివారి దర్శనం పొందవచ్చు. ఆకాశ దీపాలు వెలిగించడం ఈ మాసానికి ప్రధాన ఆకర్షణగా మారనుంది.ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్తీక మాసం కాలంలో శివార్చన, దీపదానం, తులసి పూజ చేయడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందని. ప్రతి సోమవారం శివరాత్రి నామస్మరణ, మంగళవారాల్లో మహిళల దీపోత్సవం, బుధవారాల్లో వృక్షారాధన, శనివారాల్లో హరినామ సాంకీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ, ధర్మకర్త మండల సభ్యులు, అలాగే ఆలయ ఈవో పి.వి. రమణ కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులు సౌకర్యవంతంగా పూజల్లో పాల్గొనగలిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. నిర్వాహకులు భక్తులను ఉద్దేశించి "ఈ పవిత్ర కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ స్వామివారి దర్శనం పొందుతూ జరిగే పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆ శివకృపను పొందాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. భక్తి, భవ్యం, శాంతి, ఆధ్యాత్మికతలతో నిండిన ఈ కార్తీకమాస వేడుకలు అన్నపురెడ్డిపల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నెల రోజులపాటు భక్తుల మనసులను పరవశింపజేయనున్నాయి.


ప్రజాజ్యోతి
17 Oct 2025 - Page 1

3లో..

మరణ వాంగ్మూలాన్నే...

మర్డర్ చేస్తున్నారు..?

- నాగరాజు కేసులో శూన్యం
- వాంగ్మూలం ఉన్నా ముందుకుసాగని విచారణ
- వ్యాపారుల ఆగడాలకు బలైన జీవితం
- 13న కొత్తగూడెంలో జరిగిన విషాద ఘటన
- ఇప్పటి వరకు కనీసం నింది తులు ఎవరో తేల్చని పోలీసులు
- సానుభూతి పేరుతో మధ్య వర్తుల మాయాజాలం
- సెటిల్ మెంట్ పేరుతో కేసును కప్పిపుచ్చే ప్రయత్నాలు
- నిందితుల నుండి రూ.25 లక్ష లకు బేరం?
- బాధితులకు మాత్రం రూ. 2–5 లక్షల మోసపూరిత హామీలు
- విచారణను ముడిపెడుతోన్న రాజకీయ లాబీలు
- న్యాయాన్ని నెమ్మదిగా మింగే స్తున్న ఒత్తిడులు, ఒప్పందాలు

వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య యత్నం చేసుకుని మృతి చెందిన పాత కొత్తగూడెం నివాసి మెరుగు నాగరాజు మరణం వెనక అసలు నిజాలు బయటకు వస్తున్న కొద్దీ, దాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు కూడా అంతకంతకు పెరుగుతున్నాయి. గత నెల 28న మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి సుమారు 15 రోజులు ప్రాణాలతో పోరాడి ఈ నెల 13న అతను మృతి చెందాడు. అయితే నాగరాజు చనిపోకముందే ఎందుకు ఆత్మహత్యా యత్నం చేసుకోవాల్సి వచ్చిందో, ఎవరు అతనిని ఇబ్బందులకు గురి చేశారో.. ఓ వీడియో రూపంలో ధృవీకరించాడు. కానీ ఆ వీడియోను బయటికి రానీయకుండా మొదటి రోజు నుంచే కొందరు శక్తులు అడ్డుపడినట్టు సమాచారం.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి


- వేధింపుల వెనుక మర్మం?
- మృతి చుట్టూ అనుమానాల ముసుగు...
- సెల్ఫీ వీడియో ప్రచారంతో కొత్త అనుమానాలు..?
- డబ్బులు చేతులు మారినట్టు సమాచారం..?
- మృతుడి అన్నయ్య ఫిర్యాదుతో కేసు నమోదు..

అప్పుల వేదనతో...

నాగరాజు ఆత్మహత్య..

అప్పుల భారాన్ని తట్టుకోలేక ఒక వ్యక్తి ప్రాణాలు తీసుకున్న ఘటన కొత్తగూడెం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పాత కొత్తగూడెంకు చెందిన మెరుగు నాగరాజు (45) గత నెల 27న తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో వైద్యులు వరంగల్ ఎంజీఎంకు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ నాగరాజు సోమవారం మృతి చెందాడు. దీనిపై మృతుడి సోదరుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ ఘటనలో మరిన్ని సంచలన అంశాలు వెలుగుచూస్తున్నాయి. దీనికి సంబంధించి ఒక సెల్ఫీ వీడియో ఉన్నట్టు బయట జోరుగా ప్రచారం నడుస్తోంది. నాగరాజు ఆత్మహత్యకు ముందు ఆ వీడియోలో తన మరణానికి కారణం కొందరు వ్యక్తుల పేర్లను స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,


ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
15 Oct 2025 - Page 1

- వడ్డీ భారం కింద నలిగిన జీవితం..
- కొందరు వడ్డీ వ్యాపారుల చర్యలతోనే నాగరాజు ఆత్మహత్య..
- బాగా వేధించారంటు మరణ వాంగ్మూలం వీడియో రికార్డ్
- నాగరాజు మరణం వెనుక దాగిన నిజం..
- ఆ వీడియోను దాచేందుకు కొన్ని శక్తులు తిప్పలు
- నిజాన్ని కప్పిపుచ్చే నాటకానికి తెర..
- ప్రజాజ్యోతి కథనంతో కలకలం

చివరి వీడియో..

6లో..

మొదటి సాక్ష్యం.

వాళ్ళ వేధింపులు తట్టుకోలేకనే సూసైడ్ చేసుకున్న నేను.. నన్ను బాగా హేరాజ్ (ఇబ్బంది) చేశారు. మా ఇంట్లో కట్టేస్తా.. మీ ఫ్యామిలిని పిలిపిస్తా.. నీ ఇంటిని సీజ్ చేస్తా.. ఏమనుకుంటున్నవురా నీవు.. మా సంగతి తెలియదు నీకు. మేము మాములుగా మాట్లాడుతుంటే డ్రామాలు చేస్తున్నావు. ఇక నుండి మాట్లాడడాలు ఉండవు.. నీ అంతు చూస్తాం. అని కొందరు మృతుడు నాగరాజును బెదరించినట్టు అతను ధ్రువికరించిన మరణ వాంగ్మూలం తాలుకు ఓ విడియో విశ్వసనీయ వర్గాల ద్వారా ప్రజాజ్యోతి కి అందింది. లభించిన వీడియో ఆధారాల ప్రకారం, నా... తన మరణానికి ముందు తీసిన వీడియోలో కొంతమ... వ్యక్తులు తనను వేధించారని, అప్పుల పేరుతో నిరంత... ఒత్తిడి తెచ్చారని వాపోయాడు. దీంతో అప్పుల వేదన... నెల సెప్టెంబర్ 28 ఆత్మహత్యకు పాల్పడి సోమవారం... చెందిన నాగరాజు కేసు వెనక మరో భయంకర సత్య... గులోకి వచ్చింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్ర...

## మధ్యవర్తుల మాయాజాలం...

# ఖాకీల నిర్లక్ష్యం..!

- వడ్డీ వ్యాపారుల వేధింపులతో ముగిసిన జీవితం..
- మధ్యవర్తుల మాయాజాలంతో మసకబారిన దర్యాప్తు!
- నాగరాజు కేసు వెనక సెటిల్ మెంట్ తంత్రాలు..
- విచారణ పేరుతో కాలక్షేపం చేస్తోన్న వన్‌టౌన్ పోలీసులు
- ఇంకా చూపని అరెస్టులు, నిందితులు పరారీలో..
- అలియాస్ 'లడ్డు' లాబీయింగ్ లుకలుకలు..?

**పాత కొత్తగూడెం నివాసి మెరుగు నాగరాజు ఆత్మహత్య కేసు పోలీసు వ్యవస్థలోని కొంత నిర్లక్ష్యం, మధ్యవర్తుల మాయాజాలం ఎంత లోతుగా పాతుకుపోయిందో చాటుతోంది. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య యత్నం చేసి చివరికి ప్రాణాలు కోల్పోయిన నాగరాజు కేసు ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. సెప్టెంబర్ 28న ఆత్మహత్య యత్నం చేసిన ఈయన అక్టోబర్ 13న మరణించాడు. అయితే, అతను ఆత్మహత్య యత్నం చేసిన రోజే నాగరాజు భార్య వన్ టౌన్ పోలీసులను సంప్రదించినట్టు చెబుతోంది. ఆ రోజే స్టేషన్ అధికారి నాగరాజును ఇబ్బందులకు గురి చేసిన ముగ్గురు వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లు తీసుకున్నట్టు తెలుస్తోంది.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి :** పాత కొత్తగూడెం నివాసి మెరుగు నాగరాజు ఆత్మహత్య కేసు పోలీసు వ్యవస్థలోని కొంత నిర్లక్ష్యం, మధ్యవర్తుల మాయాజాలం ఎంత లోతుగా పాతుకుపోయిందో చాటుతోంది. వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య యత్నం చేసి చివరికి ప్రాణాలు కోల్పోయిన నాగరాజు కేసు ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. సెప్టెంబర్ 28న ఆత్మహత్య యత్నం చేసిన ఈయన అక్టోబర్ 13న మరణించాడు. అయితే, అతను ఆత్మహత్య యత్నం చేసిన రోజే నాగరాజు భార్య వన్ టౌన్ పోలీసులను సంప్రదించినట్టు చెబుతోంది. ఆ రోజే స్టేషన్ అధికారి నాగరాజును ఇబ్బందులకు గురి చేసిన ముగ్గురు వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లు తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఇది జరిగి 24 రోజులు, అతను మరణించి 9 రోజులు గడిచినా ఒక్క నిందితుడిని పోలీసులు అరెస్టు చేయకపోవడం స్థానికంగా పెద్ద చర్చనీయాంశమైంది. మృతుడి రక్తసంబంధికుడే ఫిర్యాదు చేశాడని చెప్పి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు, అప్పటి నుంచి కేసు దిశను ముందుకు తీసుకెళ్లడంలో పూర్తి మౌనమే ప్రదర్శిస్తున్నారు. దాంతో పోలీసుల నిర్లక్ష్యం వెనుక కొంత మంది మధ్యవర్తుల ప్రభావం, రాజకీయ అనుబంధాలు బలంగా ఉన్నాయనే అభిప్రాయం ఇప్పుడు ప్రజల్లో బలపడుతోంది. ఎప్పుడూ లేని విధంగా విచారణ ఇంత మసకబారడానికి ఈ రెండు అంశాలే కారణమని స్థానికంగా చర్చ సాగుతోంది.

### పోలీసుల మౌనం...

నాగరాజు మరణం వెనుక ఉన్న వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు వహిస్తున్న మౌనం ప్రజల్లో అనేక అనుమానాలకు దారితీస్తోంది. "దర్యాప్తు కొనసాగుతోంది" అనే ఒక మాట తప్ప ఇంకేదీ చెప్పకుండా ఉన్న పోలీస్ అధికారులు కేసులో ఒక్క అడుగూ ముందుకు వేయకపోవడం బాధిత కుటుంబానికే కాదు, పట్టణ ప్రజలకూ ఆశ్చర్యం కలిగిస్తోంది. నాగరాజు ఆత్మహత్య యత్నం చేసిన నాటి నుంచే పోలీసులకు ఈ కేసు అంశాలపై స్పష్టమైన సమాచారం ఉన్నప్పటికీ, దాన్ని పెడచెవిన పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని బంధువులు ఆరోపిస్తున్నారు. మరణానంతరం వచ్చిన వీడియో సాక్ష్యం, అతని భార్య ముందే చెప్పిన సమాచారం, సోదరుడి ఫిర్యాదు —— అన్ని ఆధారాలు ఉన్నా పోలీసులు నిశ్శబ్దంగా వ్యవహరించడం ఈ కేసులో ఎవరిని కాపాడుతున్నారు?" అనే ప్రశ్నను తెరమీదకు తెచ్చింది. ప్రజాజ్యోతి కథనాల అనంతరం పైస్థాయి అధికారులు ఈ కేసుపై దృష్టి సారించినా, క్షేత్ర స్థాయిలో మాత్రం మార్పు కనిపించడం లేదు. అయితే నాగరాజు మృతి జరిగిన నాటి నుంచే ఈ కేసులో ఆరోపితులంతా పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. ఇప్పటివరకు వారిని గుర్తించేందుకు, పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతునే ఉన్నాయని తెలుస్తోంది.

### మధ్యవర్తుల జోక్యం...

నాగరాజు కేసులో మొదటి నుంచీ మధ్యవర్తుల హస్తం స్పష్టంగా కనబడుతోంది. నిందితులను కాపాడేందుకు ప్రభావవంతమైన కొంతమంది వ్యక్తులు రంగంలోకి దిగి, విచారణను వేరే దిశకు మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రజాజ్యోతి ప్రచురించింది. బాధిత కుటుంబంపై ఒత్తిడి, మౌన ఒప్పందాలు, చర్చల పేరుతో ఒప్పించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికంగా ఇంకా వినిపిస్తోంది. అయితే ఇందులో ప్రధానంగా సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగి అలియాస్ 'లడ్డు' అనే పాత్రపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఈయన మొదటి నుంచీ నిందితుల తరపునే వ్యవహరిస్తున్నాడని, పోలీసుల దృష్టిని తప్పుదారిలోకి మళ్లిస్తున్నాడని సమాచారం. కేవలం కాంట్రాక్ట్ ఉద్యోగికే ఉన్న ఇతనికి పోలీసులపై ఇంతటి లాబీయింగ్ ఎలా సాధ్యమవుతుందో అని ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ ముక్కున వేలేసుకుంటున్నారు. అతనితోపాటు మరో కొంతమంది వ్యక్తులు కూడా ఇందులో పరోక్షంగా ఉండి ప్రస్తుతం పక్కకు తప్పుకున్నట్టు తెలిసింది. ఇదే సమయంలో కొత్తగూడెంలో ట్రెండింగ్‌లో ఉన్న ఓ నాయకుడు, అలాగే ఒక మంత్రికి సన్నిహితుడిగా పేరుగాంచిన వ్యక్తి కూడా ఈ వ్యవహారంలో ప్రస్తుతం జోక్యం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. వీరు రాజకీయ ప్రభావంతో నిందితులను కాపాడేందుకు యత్నిస్తున్నట్టు సమాచారం. దీంతో ఈ పూర్తి అంశాన్ని పట్టణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.

### చాలెంజ్‌గా తీసుకున్నాం...

ప్రజా ఒత్తిడి పెరగడంతో "కేసును చాలెంజ్‌గా తీసుకున్నాం" అని పోలీసులు చెబుతున్నా, వాస్తవంగా మాత్రం చర్యలలో నెమ్మదిగా కదులుతున్నారు. నాగరాజు భార్య చేసిన ఫిర్యాదును ప్రారంభంలోనే అడ్డుకోవడం, మృతుడి సెల్ఫీ వీడియో ఆధారంగా కూడా ఇంకా ఎలాంటి అరెస్టు చేయకపోవడం ఇవన్నీ పోలీసుల వైఖరిపై తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. అయితే పోలీసులు విచారణ పేరుతో నిందితులపై కన్నా, చుట్టుపక్కల విషయాలపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారన్నది స్థానికంగా బలంగా వినిపిస్తోంది. ముందు ఆరోపిత నిందితులను అదుపులోకి తీసుకోకుండా, మరికొందరు "సెట్టిల్‌మెంట్" అంటూ వ్యవహరించారంటూ వారిపైనే ఎక్కువ దృష్టి సారించినట్టు తెలుస్తోంది. దాంతో ప్రజల్లో "నాగరాజు కేసులో న్యాయం పోలీసుల చర్యల్లోనే బంధించబడింది" అనే భావన మరింత బలపడుతోంది. వాస్తవానికి ఈ కేసు కేవలం ఒక ఆత్మహత్య దర్యాప్తు కాదు.. వ్యవస్థలో ఉన్న మాయాజాలం, ఒత్తిడులు, "సెట్టిల్‌మెంట్" పేరుతో ముందుకు వచ్చే వారి అవినీతి ఎక్కడికి చేరిందో చూపించే దర్పణం. అయితే ఇప్పుడు ఈ కేసులో భాదిత కుటుంభికుల ఫిర్యాదు మేరకు కాకుండా విడియో ఆధారంగానే నిందుతులను గుర్తించి ముందుకు సాగుతామని ఓ ఉన్నతా పోలిస్ అధికారి తెలిపారు.